కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న టీఎన్జీవోలు

స్ట్రాంగ్ రూంలను తనిఖీ చేసిన కలెక్టర్

హనుమకొండ, మే 15 : వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచిన ఈవీఎంలు, ఎన్నికల సామగ్రిని హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ బుధవారం తనిఖీ చేశారు. జిల్లా పరిధిలోని పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాలకు సంబంధించిన స్ట్రాంగ్ రూముల రికార్డులు, షట్టర్ల తాళాలకు వేసిన సీళ్లను తనిఖీ చేసి లాగ్ బుక్‌లను పరిశీలించారు. స్ట్రాంగ్ రూములు, భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, రికార్డుల నిర్వహణపై ఏఆర్వోలు నారాయణ, వెంకటేశ్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్‌తో పాటు తహసీల్దార్లు విజయ్ కుమార్, జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

కలెక్టర్‌కు టీఎన్జీవో నేతల అభినందన

పరకాల, వరంగల్ పశ్చిమ నియోజక వర్గాల్లో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించిన కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను టీఎన్జీవో నేతలు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టర్ చాంబర్‌లో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. జిల్లా కోశాధికారి పనికెల రాజేశ్, కేంద్ర సంఘ నాయకుడు లక్ష్మీప్రసాద్, నాయకులు భరత్, ప్రణయ్ పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్

ఈ నెల 27న జరుగనున్న వరంగల్ – ఖమ్మం – నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఏర్పాట్లపై రాష్ట్ర అదనపు ఎన్నికల అధికారులు లోకేశ్‌కుమార్, సర్ఫరాజ్ అహ్మద్ బుధవారం హైదరాబాద్ నుంచి వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉమ్మడి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. 32 జంబో, 234పెద్ద బాక్సులు సిద్ధంగా ఉన్నాయని, మరికొన్ని బ్యాలెట్ బాక్స్‌లను కూడా సిద్ధం చేస్తున్నామని చెప్పారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డీపీవో లక్ష్మీ రమాకాంత్, ఆర్డీవోలు నారాయణ, వెంకటేశ్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Jammikunta Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to Thadem Bhagya, W/o. Rajendar, Age: 41 years, Occ: House hold, r/o: H.No. 2-18, Marripalligudem village Kamalapur mandal of Hanamakonda dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 (Seven days) from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

SCHEDULE OF THE PROPERTY

All that the Existing residential house with open place property bearing GP H.No. 2-18, admeasuring to an extent of 350.00 square yards its equivalent to an extent of 292.60 square meters, covered with its RCC roof ground floor plinth area 624.43 square feets, within the boundaries, bounded on:
East: House of Thadem Rajaiah, Thadem Ailaiah & Mydam Nagaiah
West: House of Thadem Mogili
North: GP Road
South: House of Thadem Sambaiah
Is situated Marripalligudem village Kamalapur mandal of Hanamakonda dist
Date: 15-05-2024
Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Cell No. 94403 69866

PUBLIC NOTICE

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Jammikunta Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to title Mamidala Satyanarayana, S/o. Gurulingam, Age: 53 years, Occ: Business, R/o: 2-35, Kothapally village and post Bheemadevarapally mandal of Warangal Urban dist, (now presently Hanamakonda dist) by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

SCHEDULE OF THE PROPERTY

In survey number 12/A a house number 10-44 belongs to vacant place to an extent of 266.65 square yards, its equivalent to 222.92 square meters in which a RCC roof building constructed to an extent of 423.93 square feets, within the boundaries on:
East: House belongs to Singam Ramesh & Plot belongs to Pushapalatha
West: GP Road
North: Plot belongs to M. Saraiah
South: House belongs to Md. Mahaboob Ali vide bearing number 10-45
Is situated Mulkanoor village and post Bheemadevarapally mandal of Warangal Urban dist (now presently Hanamakonda dist)
Date: 15-05-2024
Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Cell No. 94403 69866

నేడు విద్యుత్ నిలిపివేత

పరకాల/దామెర, మే 15 : పట్టణంలోని పలు ప్రాంతాల్లో గురువారం విద్యుత్ అంతరాయం కలుగనున్నట్లు ఏఈ సత్యనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణంలోని 11కేవీ టౌన్ వన్ ఫీడర్ మరమ్మతు చేస్తున్నందున ఉదయం 8 నుంచి 10గంటల వరకు సాయిబాబా టెంపుల్, హెచ్‌పీ పెట్రోల్ పంపు, వ్యవసాయ మార్కెట్, అంబేద్కర్ సెంటర్, భూపాలపల్లి రోడ్, కూరగాయల మార్కెట్, బొడ్రాయి, మేదరి వాడ ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేస్తామని ప్రజలు సహకరించాలని కోరారు. ఊరుగొండ సబ్ స్టేషన్ పరిధిలోని పసరగొండ 11కేవీ ఫీడర్ పరిధిలో గురువారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ గుర్రం రమేశ్ తెలిపారు.

ఆత్మకూరు : ఆత్మకూరు సబ్‌స్టేషన్ పరిధిలోని మల్కాపేట 11కేవీ ఫీడర్‌కు ఉదయం 7 నుంచి 10 గంటల వరకు మెయింటనెన్స్ చేస్తున్నందున విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రవికుమార్ తెలిపారు. కొత్తగట్టు, మల్కాపేట, తిరుమలగిరి గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

కమలాపూర్ : ఈ నెల 16నుంచి 20 వరకు విద్యుత్ లైన్ కింద ఉన్న చెట్ల కొమ్మలు తొలగించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు కమలాపూర్, ఉప్పల్ ఏఈలు రాములు, సంపత్‌రెడ్డి బుధవారం తెలిపారు. దేశరాజ్‌పల్లి, శనిగరం రూరల్, గూడూరు, శ్రీరాములపల్లి, వంగపల్లి, మాధన్నపేట, కమలాపూర్ టౌన్‌లో విద్యుత్ అంతరాయం ఉంటుందని, ప్రజలు సహకరించాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

RECRUITMENT

jobs Apply Now!

★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277

CHANGE OF NAME

I, **Gorantala Satish S/o Gorantala Sammaiah** (Father Name) **Gorantala Sammakka** (Mother Name) **Gorantala Mamatha** (Wife Name) etc., lately called **Gorantala Sateesh** (Old Name) S/o **Gorantala Sammaiah** (Father Name) **Gorantala Sammakka** (Mother Name) **Gorantala Mamatha** (Wife Name) and R/o H.No. 11-14-61, 'O' City, Kashibugga, Warangal and Solemnly declare.

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-323227

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

కొనుగోళ్ల కోసం ఎదురుచూపు

- చేనేత సంఘాల్లో పేరుకుపోయిన బెడ్‌షీట్లు, కార్పెట్లు
- ఆరు నెలలుగా టెస్కో బకాయిల కోసం నిరీక్షణ
- మూతపడే దిశలో సంఘాలు
- పనులకు దూరమవుతున్న కార్మికులు

పోచమ్మమైదాన్, మే 15: వరంగల్ జిల్లాలోని పలు చేనేత సహకార సంఘాల్లో తయారు చేసిన ఉత్పత్తులు పేరుకుపోతున్నాయి. కోట్లాది రూపాయల విలువైన బెడ్‌షిట్లు, కార్పెట్ల అమ్మకాలు లేకపోవడంతో సంఘాలు చతికిలపడే ప్రమాదం ఉందని ఆయా సంఘాల ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే, టెస్కో నుంచి ఆరు నెలలుగా బకాయిలు రాకపోవడంతో దీనస్థితిలో సంఘాలు ఉన్నాయి. దీని ప్రభావం వీవర్స్‌పై పడడంతో కార్మికులకు పని కరువయ్యే పరిస్థితులు దాపురిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరంగల్ జిల్లాలో ప్రధానంగా కొత్తవాడతోపాటు 8 చేనేత సహకార సంఘాలు, 23 వరకు మాక్స్ సహకార సంఘాలు పని చేస్తున్నాయి. ఈ సంఘాల పరిధిలో పని చేస్తున్న నేత కార్మికులు తయారు చేసిన వివిధ రకాల నేత ఉత్పత్తులు అమ్మకాలు లేక పేరుకుపోతున్నాయి. పలు సంఘాల్లో ప్రస్తుతం రూ. 2 కోట్ల వరకు కార్పెట్లు, రూ. 3 కోట్ల వరకు బెడ్‌షిట్లు మూలుగుతున్నాయి. గతంలో రెండు మూడు నెలలకోసారి క్రమం తప్పకుండా కొనుగోలు చేసే అధికారులు.. ఈసారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అలాగే, గతంలో కొనుగోలు చేసిన ఉత్పత్తులకు సగం బకాయిలు చెల్లించి, మిగతావి పెండింగ్‌లో పెట్టారు. దాదాపు రూ. కోటిపైన రావాల్సి ఉన్న బకాయిల కోసం నేత సంఘాల ప్రతినిధులు ఎదురుచూస్తున్నారు.

ఆఫీసర్ల తొలగింపుతో మరింత జాప్యం

చాలాకాలం నుంచి టెస్కో కార్యాలయాల్లో పని చేస్తున్న టెక్నికల్ ఆఫీసర్లను కాంగ్రెస్ ప్రభుత్వం తొలగించింది. దీంతో వీరు తమకు న్యాయం చేయాలని కోరుతూ కోర్టును ఆశ్రయించడంతో నేత సంఘాల్లో కొనుగోళ్లు ఆగిపోయినట్లు తెలుస్తున్నది. ప్రస్తుతం చేనేత సంఘాల్లో నిల్వ ఉన్న ఉత్పత్తులను టెస్కో అధికారులకు బదులు చేనేత జౌళిశాఖ అధికారులు కొనుగోలు చేయాలని

పేరుకుపోయిన చేనేత ఉత్పత్తులు

సంబంధిత కమిషనర్ ఆదేశాలు జారీ చేయడం మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా తయారైంది. గతంలో టెస్కో అధికారులు అనుభవంతో కొనుగోలు చేసిన నేత ఉత్పత్తులను అధికారులు కొనుగోలు చేయడానికి ముందుకు రావడం లేదని తెలుస్తోంది. ఇంతవరకు తాము చేయని ఈ పనులను ఇప్పుడు చేయలేమని చెబుతున్నట్లు సమాచారం. దీంతో సంఘాల్లో రోజురోజుకూ పేరుకుపోతున్న నిల్వలతో ఆర్థికంగా లేని సంఘాలు మూతపడే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తమవుతున్నది. అలాగే, కార్మికులకు పని కల్పించే పరిస్థితి లేదని వారు పేర్కొంటున్నారు.

ఆదుకుంటున్న ఆంధ్రా సర్కార్..

తెలంగాణ సర్కార్ నేత ఉత్పత్తుల కొనుగోళ్లలో జాప్యం చేస్తుండగా, ఆంధ్రా సర్కార్ కొంతవరకు ఆదుకోవడానికి ముందుకు వస్తున్నది. ఇక్కడి నేత సంఘాల్లో తయారైన కార్పెట్లను కొనుగోలు చేసేందుకు అక్కడి అధికారులు సిద్ధంగా ఉన్నారు. దీంతో అధికారుల ఆదేశాల ప్రకారం అక్కడి సిబ్బంది విచ్చేసి కార్పెట్లను కొనుగోలు చేయడంతో సంఘాలు కొంతవరకు ఊపిరి పీల్చుకుంటున్నాయి. ఇప్పటి వరకు రూ. 2 కోట్ల వరకు కార్పెట్లను కొనుగోలు చేసినట్లు తెలుస్తున్నది. గతంలో ఉన్న బకాయిలను కూడా ఆంధ్ర సర్కార్ ఇటీవల చెల్లించడం సంఘాలకు ఊరట కలిగింది.

డాక్టర్‌పై రైల్వే సీఎంఎస్ నారాయణస్వామికి ఫిర్యాదు చేస్తున్న ఉద్యోగులు

రైల్వే వైద్యుడిపై సీఎంఎస్‌కు ఫిర్యాదు

కాజీపేట, మే 15 : కాజీపేట రైల్వే పాలిక్లినిక్‌ను బుధవారం తనిఖీ చేసేందుకు వచ్చిన దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ రైల్వే చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ (సీఎంఎస్) డాక్టర్ నారాయణ స్వామికి తెలంగాణ రైల్వే జేఏసీ ఫిర్యాదు చేసింది. తెలంగాణ రైల్వే జేఏసీ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్ మాట్లాడుతూ.. కాజీపేట ఈఎల్ఎస్‌లో టెక్నీషియన్ రమేశ్ తన భార్యకు ఈ నెల 13న కడుపునొప్పి రావడంతో రైల్వే పాలిక్లినిక్‌లో చేర్చించాడని, డ్యూటీ డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో నర్సు వైద్యం చేసిందన్నారు. నొప్పి తగ్గకపోవడంతో నర్సు ఫోన్ చేయగా అరగంట తర్వాత డాక్టర్ వచ్చాడన్నారు. రోగి భర్త రమేశ్‌ను వైద్యుడు ఉద్యోగం తీయిస్తానని బెదిరించాడన్నారు. స్పందించిన రైల్వే సీఎంఎస్ డ్యూటీ డాక్టర్‌పై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.

విద్యుత్ వినియోగదారులు సహకరించాలి

పోచమ్మమైదాన్/ఐనవోలు, మే 15: వరంగల్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు అధికారులు తెలిపారు. దేశాయిపేట సబ్‌స్టేషన్ పరిధిలోని నవయుగ కాలనీ, దేశాయిపేట, బాలాజీనగర్, ఎంహెచ్ నగర్, నజ్రత్‌పుర, ఆరెపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని అయ్యప్ప టెంపుల్, అగ్రకల్చర్ కాలేజీ, పోచమ్మమైదాన్ సబ్‌స్టేషన్ పరిధిలోని మర్రి వెంకటయ్య కాలనీ, శాంతినగర్, సెకండ్ బ్యాంక్‌కాలనీ, గాయత్రి కాలనీ, మార్కండేయ టెంపుల్, 80 ఫీట్ల రోడ్డు, భారతి డిగ్రీ కాలేజీ, గొర్రెకుంట సబ్‌స్టేషన్ పరిధిలోని హౌసింగ్ బోర్డు, కీర్తినగర్, గరీబ్‌నగర్, గొర్రెకుంట, ఫోర్ట్ వరంగల్ సబ్‌స్టేషన్ పరిధిలోని తూర్పుకోట, పడమరకోట, మధ్యకోట, ఆదర్శనగర్, చింతల్, పుప్పాలగుట్టలో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. అలాగే, ట్రీ కట్టింగ్ నేపథ్యంలో ఐనవోలు 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని ఒంటిమామిడిపల్లి ఫీడర్‌లో వ్యవసాయ బావులు, కొండపర్తి సబ్‌స్టేషన్ పరిధిలోని నర్సింహులగూడెం, ముల్కలగూడెం, వెంకటాపురం సబ్‌స్టేషన్ పరిధిలోని వెంకటాపురంలో వ్యవసాయానికి ఉదయం 9 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ శివకుమార్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

కేయూ స్టూడెంట్ వెల్ఫేర్ డైరెక్టర్‌గా నిరంజన్

హనుమకొండ చౌరస్తా, మే 15: కేయూ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్(కాంట్రాక్ట్) బైరి నిరంజన్ శ్రీనివాస్ వర్సిటీ స్టూడెంట్ వెల్ఫేర్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన సుబేదారి పీజీ కాలేజీలో పని చేస్తున్నారు.

అడ్మిషన్ల డైరెక్టరేట్ సంయుక్త సంచాలకుడిగా భిక్షపతి

కేయూ అడ్మిషన్ల డైరెక్టరేట్ సంయుక్త సంచాలకుడిగా హిస్టరీ విభాగ ఒప్పంద అధ్యాపకుడు భిక్షపతిని నియమిస్తూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా భిక్షపతిని పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

పిల్లల వార్డు వద్ద వర్షపు నీరు తొలగింపు

'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

పోచమ్మమైదాన్, మే 15 : వరంగల్ ఎంజీఎం దవాఖానలోని పిల్లల వార్డుకు వెళ్లే దారిలో వర్షపు నీటిని తొలగించారు. రోడ్డుపై వర్షపు నీరు నిల్చిపోవడంతో సిబ్బంది, పిల్లల తల్లిదండ్రుల ఇబ్బందులపై నమస్తే తెలంగాణలో 'ఎంజీఎం పిల్లల వార్డు దారిలో గుంత' శీర్షికన బుధవారం కథనం ప్రచురితమైంది. ఉన్నతాధికారి ఆదేశాలతో ఆర్ఎంవో డాక్టర్ శ్రీనివాస్ సిబ్బందితో కలిసి గుంతను పరిశీలించారు. వెంటనే ఆయన శానిటేషన్ సిబ్బందితో గుంతలోని నీటిని తొలగింపజేశారు.



వర్షపు నీటిని తొలగించిన తర్వాత రోడ్డు

ఎంజీఎం ఏడీగా లక్ష్మీరాజం కొనసాగింపు

పోచమ్మమైదాన్, మే 15: వరంగల్ ఎంజీఎం దవాఖాన అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ)గా లక్ష్మీరాజం మళ్లీ బుధవారం విధుల్లో చేరారు. ఇటీవల ఆయనపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో డైరెక్టర్ ఆఫ్ హెల్త్‌కు సరెండర్ చేసిన విషయం తెలిసిందే. దీంతో ఆయన హైకోర్టును ఆశ్రయించి స్టే తెచ్చుకున్నారు. అయితే, అప్పటికే దవాఖాన ఉన్నతాధికారి తాత్కాలికంగా డాక్టర్ ప్రసాద్‌ను ఏడీగా నియమించారు. దీంతో లక్ష్మీరాజం ఎటు తేల్చుకోలేక నిత్యం ఆఫీసుకు వచ్చి వెళ్తున్నారు. చివరకు హైకోర్టు ఆదేశాల మేరకు ఆ ఉన్నతాధికారి లక్ష్మీరాజంకు అవకాశం కల్పించారు. దీంతో ఇద్దరి మధ్య నెలకొన్న వివాదం సమసిపోతుందా లేదా మళ్లీ ఎక్కడకు దారితీస్తుందోనని దవాఖానలో చర్చనీయాశంగా మారింది.

రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

- చిరుజల్లులకు పంట సాగు చేయొద్దు
- డాక్టర్ రావుల ఉమారెడ్డి

కాశీబుగ్గ, మే 15: వర్షాకాలం ప్రారంభం కానున్నందున రైతులు సమయాత్తం కావాల్సిన అవసరం ఉందని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వరంగల్ సహ పరిశోధన సంచాలకుడు డాక్టర్ రావుల ఉమారెడ్డి సూచించారు. బుధవారం ఆయన వ్యవసాయ భూములను పరిశీలించారు. వేసవిలో లోతు దుక్కులు చేయాలని, పంట అవశేషాలను కాల్చకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అవసరం ఉన్నచోట మృత్తిక పరీక్ష చేసుకోవాలని, తద్వారా ఎరువులను క్రమపద్ధతిలో వేసుకునేందుకు వీలవుతుందన్నారు. పచ్చిరొట్టను (జీలుగ, జనుము, పిల్లి పెసర) సాగు చేసుకోవాలని కోరారు. శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు లేదా అనుభవం ఉన్న ఆదర్శ రైతుల నుంచి పూర్తి సమాచారం తీసుకొని పంట రకాలను ఎంపిక చేసుకోవడం ఉత్తమమన్నారు. చిన్నచిన్న జల్లులు పడగానే చాలా మంది రైతులు తొందరపడి పంట సాగు చేస్తుంటారని గుర్తుచేశారు. దీనివల్ల భూమిలో ఉండే అధిక వేడికి విత్తనాలు మొలకెత్తవని వివరించారు. ఎర్ర చెలక నేలలైతే 70 మి.మీ, నల్లరేగడి నేలలైతే 60 మి.మీ వర్షపాతం నమోదైతేనే విత్తనాలు విత్తుకోవాలని సూచించారు. రైతులంతా ఒకేరకమైన హైబ్రిడ్ విత్తనాలను ఎంచుకోవడంపై మొగ్గుచూపుతున్నారని, అలా కాకుండా ఏ రకం హైబ్రిడ్ ఎంచుకున్నా యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడి వస్తుందన్నారు.

బాధిత కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ

ఐనవోలు, మే 15: మృతుడి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు బుధవారం పరామర్శించారు. పంథిని గ్రామానికి చెందిన ఎర్రబెల్లి సుదర్శన్‌రావు అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎర్రబెల్లి, మార్నేని, సొసైటీ వైస్ చైర్మన్ చందర్‌రావు గ్రామానికి చేరుకొని సుదర్శన్‌రావు మృతదేహానికి పూలమాల వేసి నివాళుర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి వెంట మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రావు, నాయకులు ఉన్నారు.

సామ్రాజ్యలక్ష్మిగా భద్రకాళీ అమ్మవారు

వరంగల్, మే 15 : భద్రకాళీ ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం అమ్మవారు సామ్రాజ్యలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నిత్యాహ్నికం, గంధోత్సవం నిర్వహించారు. సాయంత్రం సాలభంజిక వాహనంపై భద్రకాళిని ఊరేగించారు.

శతాబ్ది ఉత్సవాలు ప్రారంభం

చెన్నారావుపేట, మే 15: తిమ్మరాయిన్‌పహాడ్‌లోని చర్చిలో బుధవారం శతాబ్ది ఉత్సవాలను ప్రారంభించారు. మొదటి రోజు గ్రామస్తులు, బంధుమిత్రులకు విందు ఏర్పాటు చేశారు. గ్రామంలో మరణించిన వారి ఆత్మల నిత్య విశ్రాంతి కోసం రెవా తుమ్మ యాగారెడ్డి ఆధ్వర్యంలో సమష్టి దివ్య బలి పూజలు చేశారు. అనంతరం సమాధుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

భార్యను చంపిన భర్తకు జీవితఖైదు

చెన్నారావుపేట, మే 15: ఎనిమిదేళ్ల క్రితం లచ్చినాయక్‌తండాలో మాలోత్ రవి అదనపు కట్నం కోసం తన భార్య రమను కొట్టడంతో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆమె తండ్రి భూక్యా జమ్లా ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేసిన పోలీసులు తగిన సాక్ష్యాలను వరంగల్ అడిషనల్ సెషన్స్ కోర్టులో సమర్పించారు. న్యాయమూర్తి ప్రేమలత సాక్ష్యాధారాలను పరిశీలించి రవికి జీవిత ఖైదు విధించినట్లు సీఐ చంద్రమోహన్, ఎస్సై అరుణ్ కుమార్ తెలిపారు.

ఉప ఎన్నిక నిర్వహణకు ఏర్పాట్లు

ఖిలావరంగల్, మే 15: వరంగల్, ఖమ్మం, నల్లగొండ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నిక నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. జిల్లాలో 59 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. 65 జంబో బాక్సులు, 48 పెద్ద బాక్సులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.

ఇంత నిర్లక్ష్యమా..?

- విలేజ్ పార్క్‌ను వదిలేశారు..
- అగ్నికి ఆహుతైన వనంలోని చెట్లు
- నెలలు గడిచిగా పట్టించుకోని కార్యదర్శి

శాయంపేట, మే 15 : మండలంలోని నూర్జహాన్‌పల్లి పల్లె ప్రకృతి వనాన్ని అధికారులు గాలికి వదిలేశారు. గత ప్రభుత్వం ప్రతి ఊరికి ఒక విలేజ్‌పార్కును ఏర్పాటు చేసింది. అయితే నూర్జహాన్‌పల్లిలోని పార్కులో రెండు నెలల క్రితం మంటలు అంటుకుని చెట్లు దగ్ధమైనట్లు స్థానికులు చెప్పారు.

నూర్జహాన్‌పల్లిలోని ప్రకృతి వనంలో దగ్ధమైన చెట్లు

అయితే స్థానిక కార్యదర్శి పార్కును పునరుద్ధరించాల్సి ఉన్నా నెలల తరబడి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు వారు ఆరోపిస్తున్నారు. కనీసం వనంలోని చెట్లను చూసింది లేదని, కాలిన చెట్ల స్థానంలో కొత్త మొక్కలు నాటింది లేదని మండిపడుతున్నారు. నిరంతరం పర్యవేక్షించాల్సిన మండలాధికారులు ఆఫీసుకే పరిమితం అవుతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విలేజ్ పార్కులను గ్రామ పంచాయతీ నిర్వహించాల్సి ఉన్నప్పటికీ పంచాయతీ కార్యదర్శి రోజు అటువైపు నుంచే వెళ్తున్నా కన్నెత్తి చూడడం లేదని స్థానికులు చెప్పారు. కేవలం గత ప్రభుత్వ హయాంలో చేపట్టిందే కదా.. ఇప్పుడు ఎవరు అడుగుతారన్న నిర్లక్ష్య ధోరణి కార్యదర్శులు, అధికారుల్లో కనిపిస్తున్నదని ఆరోపిస్తున్నారు. గాలి దుమారం, వర్షంతో ఉన్న వనంలోని చెట్లు నేలవాలినా ఎవరూ పట్టించుకోవడం లేదని చెబుతున్నారు.

కార్పొరేట్ కాలేజీల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

హనుమకొండ చౌరస్తా, మే 15 : 2024-25 విద్యా సంవత్సరానికి హనుమకొండ జిల్లాలోని కార్పొరేట్ ఇంటర్ కళాశాలల్లో ప్రవేశాల కోసం ప్రభుత్వ పాఠశాలల్లో చదివి, 10వ తరగతిలో 7.0 ఆపై జీపీఏ సాధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనార్టీ, దివ్యాంగ విద్యార్థుల నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి నిర్మల ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30లోగా www.telanganaepass.cgg.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు 96763 59439 సెల్ నంబర్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.

న్యాక్ గ్రేడింగ్‌లో కేయూ బిల్డింగ్ డివిజన్ కీలకపాత్ర

హనుమకొండ చౌరస్తా, మే 15 : న్యాక్ గ్రేడింగ్‌లో కేయూ బిల్డింగ్ డివిజన్ కీలకపాత్ర పోషించిందని వీసీ తాటికొండ రమేశ్ అన్నారు. బుధవారం కేయూ బిల్డింగ్ డివిజన్‌లో వీసీ పదవీ బాధ్యతల విరమణ సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విశ్వవిద్యాలయ అభివృద్ధిలో అందరి కృషి ఉంటుందని, సమష్టిగా ఉండి ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వరంగ యూనివర్సిటీలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని, పార్ట్‌టైం, కాంట్రాక్టు బోధనా సిబ్బంది, బోధనేతర ఉద్యోగులకు వేతనాల పెంపు చేశామన్నారు. ఈ సందర్భంగా వీసీని బిల్డింగ్ డివిజన్ సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ మల్లారెడ్డి, మల్లికార్జునరెడ్డి, దూరవిద్య సంచాలకులు రామచంద్రం, ఇంజినీర్లు రామయ్య, భవానీప్రసాద్, ఫైనాన్స్ ఆఫీసర్ తోట రాజయ్య, ఆడిట్ ఆఫీసర్ లింగంపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.